

# 7 తమాషా కథ



రెండు  లకు రొట్టె దొరికింది. దానిని సమానంగా పంచమని  ని కోరాయి. ఆ  వెంటనే  కి వెళ్లింది. ఒక  తీసుకొని వచ్చి  ముందు కూర్చుంది. ఆ త్రాసులో తూచి తమకు  ను సమంగా పంచమని కోతిని కోరాయి.  రొట్టెను రెండు భాగాలు చేసి  లోని పళ్ళాలలో వేసింది.  లో ఒక పళ్ళెం పైకి లేచింది. ఇంకొక పళ్ళెం కిందికి దిగింది. కిందికి దిగిన పళ్ళెంలో ఎక్కువ  ఉందని కోతి  ను కొంచెం విరిచి తినేసింది. మళ్ళీ తూచింది. త్రాసు పళ్ళాలు కిందికి పైకి అయ్యాయి.  మళ్ళీ ఎక్కువ ఉన్న రొట్టెను విరిచి తినింది. ఇలా చేస్తూ రొట్టె అంతా తినేసింది.  రెండూ బిక్కముఖాలు వేసుకొని వెళ్ళాయి.

## పోరునష్టం – పొందు లాభం

**I. వినండి–చెప్పండి.**

**అ. ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1. రొట్టె ఎవరికి దొరికింది ?
2. కోతి ఊళ్ళోకి వెళ్ళి ఏం తెచ్చింది ?
3. రొట్టెను పూర్తిగా ఎవరు తినేసారు ?

**ఆ. మూడు–నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. కోతి రొట్టెను ఏ విధంగా పంచాలనుకుంది?
2. పిల్లులు ఎందుకు బిక్కముఖాలు వేసాయి ?

Y07XKQ

**ఇ. ఖాళీలను పూరించండి.**

1. కోతి వెంటనే ________ కి వెళ్ళింది.
2. ________ ను సమంగా పంచమని కోతిని కోరాయి.
3. ఒక ________ పైకి లేచింది.
4. త్రాసు పళ్ళాలు ________ అయ్యాయి.

**ఈ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. <u>దానిని</u> సమానంగా పంచమని కోతిని <u>కోరాయి</u>.
2. <u>కోతి</u> రొట్టెను <u>కొంచెం</u> విరిచి తినింది.
3. పిల్లులు రెండూ <u>బిక్క</u> ముఖాలు వేసుకొని వెళ్ళాయి.

**సృజనాత్మకత:** బొమ్మలు, సంఖ్యలు, పదాలతో కథను పూరించండి. కథకు పేరు పెట్టండి.

______

అనగనగా ఒక ______ ఆ రాజుకు ______ గురు కొడుకులు. ఏడుగురు కొడుకులు ఏడు ______ లు పట్టుకొచ్చారు. ఆ ఏడు చేపలను వారు ఎండబెట్టారు. వానిలో ఒక ______ ఎండలేదు. అప్పుడు



**రాజకుమారులు :** చేపా ! ______ ! ఎందుకు ఎండలేదు ?

**చేప :** గడ్డిమోపు అడ్డం వచ్చింది.

**రాజకుమారులు :** గడ్డిమోపా ! ______ ! ఎందుకు అడ్డమొచ్చావు ?

**గడ్డిమోపు :** ఆవూ ______ మేయలేదు.

**రాజకుమారులు :** ఆవూ ! ______ ! ఎందుకు ______ లేదు?

**ఆవు :** పశులకాపరి నన్ను మేపలేదు

**రాజకుమారులు :** పశువులకాపరీ ! పశువుల ______ ! ఆవునెందుకు మేపలేదు ?

**పశువులకాపరి :** అవ్వ నాకు బువ్వ ______ లేదు.

**రాజకుమారులు :** అవ్వా ! అవ్వా ! ఎందుకు ______ పెట్టలేదు ?

**అవ్వ :** పాప ఏడ్చింది.

**రాజకుమారులు :** పాపా ! ______ ! ఎందుకు ఏడ్చావు ?

**పాప :** చీమ కుట్టింది.

**రాజకుమారులు :** చీమా ! చీమా ! ______ ? కుట్టావు ?

**చీమ :** నా బంగారు పుట్టలో ______ పెడితే నేను కుట్టనా ?

